విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

బుధవారం 06 మార్చి 2024 8 పేజీలు

ఆశలన్నీ వెలుగొండపైనే..

- నేడు రెండవ టన్నెల్‌ను ప్రారంభించనున్న సీఎం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు

పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డితో పాటు యర్రగొండపాలెం వైసీపీ ఇన్‌చార్జి తాడిపర్తి చంద్రశేఖర్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు.

2లో

– విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

ఇంటర్మీడియట్ పరీక్షల్లో చూచిరాతలకు అవకాశం ఉండకూడదు

విశాలాంధ్ర - బాపట్ల : ఇంటర్మీడియట్ పరీక్షలలో అవాంతరాలు, చూచి రాతలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.ఆ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణపై ఆయన ఆరా తీశారు.368 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా,5గురు గైర్హాజరయ్యారని ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు.చూచి రాతలకు ఎలాంటి అవకాశమియ్యరాదన్నారు.

ఆడపిల్లలు ఇంటికి వెలుగులు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఆడపిల్లలు ఇంటికి వెలుగులు అని సీడీపీఓ శైలజ, అంగన్వాడి సూపర్వైజర్లు అరుణకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని ఖండోలులో నిర్వహించిన భేటీ బచావో...భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను కన్న తల్లులకు అభినందన కార్యక్రమం నిర్వహించి వారికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారంను తీసుకోవాలని సూచించారు. సంప్రదాయంగా తక్కువ ఖర్చులో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాల్లో అధికంగా ప్రొటీన్లు ఉంటాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికారాన్ని గర్భిణులు, బాలింతలు, బాలికలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యముగా ఉండాలని చెప్పారు.గర్భవతులు క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అలాగే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని వారు తెలియజేశారు.

శివాలయంలో వేగేశన పూజలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని కర్లపాలెంలో శ్రీ గంగా గౌరీ సమేత బద్రీ కేధారేశ్వర శివాలయంలో నియోజకవర్గ టీడీపీ,జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సాయిబాబాను వేడుకొన్నట్లు తెలిపారు.

జయహో బీసీ సభకు తరలిన టీడీపీ

విశాలాంధ్ర - కర్లపాలెం : మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా మంగళవారం నిర్వహించిన జయహో బీసీ సదస్సుకు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ టీడీపీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆశలన్నీ వెలుగొండపైనే..

- నేడు రెండవ టన్నెల్‌ను ప్రారంభించనున్న సీఎం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డితో పాటు యర్రగొండపాలెం వైసీపీ ఇన్‌చార్జి తాడిపర్తి చంద్రశేఖర్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. దోర్నాల సమీపంలోని కొత్తూరు వద్ద వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండవ సొరంగ నిర్మాణాన్ని చేపట్టారు. 16 కిలోమీటర్ల పాటు సొరంగ నిర్మాణం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి దీనిని ప్రారంభించ నున్నారు. అయితే వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం ఇంతవరకు చెల్లించలేదు. సీఎం పర్యటన సందర్భంగా బాధితులు ఎవరైనా వచ్చి ఆందోళన చేస్తారన్న ఉద్దేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. వాస్తవానికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని పంపిణీ చేస్తే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాల్లో కొంతభాగం త్రాగు, సాగునీటి సమస్య కూడా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తయినట్లు అధికార యంత్రాంగం చెప్తున్నప్పటికీ ప్రాజెక్టు ఇంకా నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదని అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా కొత్తూరు నుంచి శ్రీశైలం డ్యాం వరకు సొరంగాన్ని త్రొవ్వి రెండవ టన్నెల్ పూర్తయిన సందర్భంలో నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

తీరంలో యువకుడి ప్రాణాలు రక్షించిన పోలీసులు

విశాలాంధ్ర - బాపట్ల : సముద్రంలో కెరటాల దాటికి మునిగిపోతున్న యువకుడిని పోలీసులు రక్షించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లో కెళితే గుంటూరు పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు సముద్రంలో మునుగుతుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అలల తాకిడికి మామిడి జాన్సన్ అనే యువకుడు సముద్రంలో లోతుకు కొట్టుకుపోతు ఆహకారాలు చేస్తుండడంతో గమనించిన పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్ళు వెంటనే సముద్రంలోకి వెళ్లి జాన్సన్ ప్రాణాలను రక్షించి సముద్రపు ఒడ్డుకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించి స్నేహితులకు అప్పగించారు.పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తంచేశారు.యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్రతీరంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించిన జిల్లా ఎస్పీకి,సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ శరవేగంగా స్పందించి యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరంలో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామన్నారు.నిత్యం సముద్రతీరం వెంబడి పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ సముద్ర ఆటుపోట్లకు గురి అవుతుంటే వెంటనే యాత్రికులను అప్రమత్తం చేస్తున్నా రన్నారు. గజ ఈతగాళ్ళను ప్రజల ప్రాణాల రక్షణ కొరకు తీరం వెంబడ నియమించడం జరిగిందన్నారు. యాత్రికులు పోలీస్ శాఖ యొక్క సూచనలను,హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ సూచనలు యాత్రికుల భద్రత,రక్షణ కొరకు సూచించబడినాయని ప్రతిఒక్కరు గమ నించాలన్నారు. సముద్రంలోకి కొట్టుకుపోతున్న యువకుడి ప్రాణాలు రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్ళను జిల్లా ఎస్పీ అభినందించారు.

టీడీపీతోనే బీసీలకు పూర్వ వైభవం

విశాలాంధ్ర - మార్టూరు : టీడీపీతోనే బీసీలకు పూర్వవైభవం వస్తుందని, రాజకీయంగా ఆర్థికంగా సముచిత స్థానం కల్పించడం లక్ష్యంగా టీడీపీ బీసీ డిక్లరేషన్ చేపడుతున్నట్లు టీడీపీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.మంగళవారం మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహించిన జయహో బీసి సదస్సుకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ పదవులు కల్పించి అన్ని అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు.బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం అని పేర్కొన్నారు.బీసీ సమస్యల పరిష్కారానికి డిక్లరేషన్ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీసీలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.పెద్ద ఎత్తున తరలి వెళ్ళిన బీసీ సోదరులు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపుమేరకు నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి బీసీ సోదరులు పెద్ద ఎత్తున జయహో బీసీ సదస్సుకు తరలి వెళ్లారు. పర్చూరు, యద్దనపూడి, మార్టూరు, కారంచేడు, చిన్నగంజాం, ఇంకొల్లు మండలాల నుంచి వందలాది వాహనాలలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. స్థానిక నాయకులు మండల అధ్యక్షులు జండా ఊపి ఆయా గ్రామాలలో ర్యాలీలను ప్రారంభించారు.

పేదల సొంతింటి కల సాకారం

ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం చేయటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని పెద్దింటమ్మ తల్లి దేవాలయంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న రిజిస్ట్రేషన్ చేయించిన ఇంటి స్థలం హక్కు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి వారు లబ్ధిదారులకు అందజేశారు. కోన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. ఆ పథకం ద్వారా పేదలకు సొంతిళ్లు ఉండాలనే అభిలాషతో ప్రతి పేద కుటుంబానికి భూమిని ఉచితంగా ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందిం చిందన్నారు. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ హక్కు శాశ్వత భూహక్కు పత్రాలుగా చెలామణి అవుతాయన్నారు.ఈ హక్కు పత్రాలపై బ్యాంకు రుణాలు పొందవచ్చునని లేదా విక్రయించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నల్లమోతు రూతురాణి, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్, ఎంపీపీ యారం వనజ, మార్కెట్‌యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లావుల ఏడు కొండలు, ప్రజా ప్రతి నిధులు ఉన్నారు.

టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-ఒంగోలు: నగరంలోని పార్టీ కార్యాలయంలో 3వ డివిజన్‌కు చెందిన వైసీపీ సానుభూతిపరులు షేక్ సుల్తాన్, షేక్ హాజీ, షేక్ గుల్జార్, షేక్ సబీరాయ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు సుమారుగా 20 కుటుంబాలకు జనార్దన్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొరారి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, బూత్ ఇంచార్జి కోమటినేని పద్మావతి, షేక్ అమ్మల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరూ ఉండి అనాథాశ్రమంలోకి..

విశాలాంధ్ర- కురిచేడు: కష్టసుఖాలలో వారి వెంట నడిచే వారే నిజమైన బంధువులు అందరూ ఉన్న అనాథలుగా మారుతున్న వృద్ధులు. స్థానిక మాలపల్లెలో నివాసముంటున్న మాలపోలు ఆశీర్వాదం ఈమెకు పిల్లలు లేరు తన సొంత చెల్లెలి కుమారుని చిన్నతనం నుండి సాకి విద్యాబుద్ధులు నేర్పించి పెద్దవాడిని చేసి ప్రభుత్వం ఉద్యోగిగా తయారు చేసింది. చివరకు సాకిన కొడుకే పట్టించుకోకుండా వదిలేయడంతో అనాధగా దిక్కులేని పరిస్థితిలో పడి ఉన్న తరుణంలో ఇరుగుపొరుగువారు గమనించి మండలంలోని పడమట వీరాయపాలెంలో ఉన్న శ్రీ కరుణ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈమె అంగన్వాడి సెంటర్లో కార్యకర్తగా పనిచేశారు. ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుంది. ఈ క్రమంలో ఆరోగ్య సమస్యలు చుట్టూ ముట్టిన సమయంలో దిక్కులేని పరిస్థితిలో వృద్ధాప్యంలో చేర్పించారు.

ఇంటర్ విద్యార్థి అస్వస్థత

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండల కేంద్రమైన ముళ్ళమూరులో గల ఆదర్శ పాఠశాలలో మరియు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి అమర్నాథ్ రెడ్డి మంగళవారం అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. ఊపిరి ఆడక పోవడం, కాళ్లు చేతులు బిగుసుకుపోయి ఇబ్బందులు పడుతున్న సమయంలో స్పందించిన ఉపాధ్యాయులు వై వి సుబ్బారావు, లక్ష్మీనారాయణ, హరిబాబు, వెంకటేశ్వరరావు, గ్రేస్ ఇవాంజలి, రాముడు వెంటనే ఓ ప్రైవేట్ వాహనంలో ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. వైద్యాధికారులు ఎం జాస్మిన్, బి మధు శంకర్ విద్యార్థికి ప్రథమ చికిత్స చేసి కొంత ఉపశమనం కలిగేలా చేశారు. విద్యార్థి బంధువులు వెంటనే ఓ ప్రైవేటు వాహనంలో అద్దంకి తీసుకు వెళుతుండగా మరల దర్శి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తీసుకువెళ్లారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా మార్చి 4 నుండి 10వ తారీకు వరకు నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కంచిక చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గొట్టుముక్కల రోడ్డులో భవన నిర్మాణ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణారెడ్డి, కంచికచర్ల మండల కార్యదర్శి కాశిబోయిన రాంబాబు, కంచికచర్ల మండలం నాయకులు కంభంపాటి శ్రీనివాసరావు, బడేటి దాసు, కంభంపాటి మాధవరావు,దూళ్ళ సాయి, చింతకుంట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాతపాటి అంజిబాబు వైపు.. అధినేతల చూపు

విశాలాంధ్ర - బాపట్ల : బీసీలు అత్యధికంగా ఉన్న చీరాల నియోజకవర్గం ఆయా సామాజిక వర్గాలకు చెందిన బలమైన వ్యక్తిని పోటీలో దించాలని ఇరు పార్టీల అధిష్టానాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పోటీలో ఎవరైన సరైన అభ్యర్థినే ఎంచుకోవాలని భావిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే బీసీ అభ్యర్థి టీడీపీకు ఇంచార్జ్‌గా కొనసాగుతున్న ఆ పార్టీ ఆయనకి ఇస్తే వైసీపీ అభ్యర్థితో తలబడి గెలవగలడా అసలు వైసీపీ అభ్యర్థిగా ఎవ్వరిని ప్రకటిస్తుందని పరిశీలనలో తెదేపా ఉందనేది స్పష్టమవుతుంది. కొణిజేటి రోశయ్య ప్రియ శిష్యుడిగా గుర్తింపు పొందిన రజక సామాజిక వర్గం నాయకుడు పాతపాటి అంజిబాబు చీరాల నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో స్నేహం కలిగి పటిష్టమైన బలం ఉన్న వ్యక్తిగా రెండు ప్రధాన పార్టీలు గుర్తిస్తున్న విషయం రాజకీయ నాయకుల మాటల్లో వినవస్తుంది. అయితే తన సామాజికవర్గంలో రాష్ట్రస్థాయిలో బలమున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని ఇటీవల కాలంలో భారీ సభ ఏర్పాటుతో రెండు పార్టీలు చూపు తన వైపు చూసేలా తన కార్యచరణను రూపుదిద్దుకున్న వ్యక్తిగా అంజిబాబు నిలిచారు. చీరాల నియోజకవర్గం స్థానికుడు కావడంతో తన సామాజికవర్గం లో ఇంచుమించు 16,000 ఓట్లు ఉండటం వైశ్యుల్లో బలమైన స్నేహ సంబంధాలు కలిగి ఉండటం ఆ నియోజకవర్గంలోని ప్రధాన సామాజిక వర్గంలో విస్తారమైన పరిచయాలు ఇతనికి తోడు వచ్చే అంశాలు. బీసీల్లో ఎవ్వరికీ సమస్య వచ్చిందన్నా పిలవగానే పలికే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా బీసీకే ఇవ్వాలని ఇరు ప్రధాన పార్టీల ఆలోచనలకు బలమైన ఓటింగ్ బ్యాంక్ తెచ్చుకుని స్నేహ సంబంధాలు ఉన్న వ్యక్తి అంజి బాబుకు కొంత కలిసొచ్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు. ఆర్థికంగా కూడా ఖర్చు పెట్టడంలో వెనకాడడనే స్వభావం ఉందనే విషయం ఇప్పటికే రాష్ట్రంలో తన సామాజికవర్గం అభ్యున్నతికి పలు కార్యక్రమాలు చేసి చాటుకున్న విషయంతో తేటతెల్లమైంది. బీసీల్లో మూడో స్థానంలో ఉన్న సామాజికవర్గ చెందిన వ్యక్తి గత 20 సంవత్సరాల్లో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, ప్రముఖులు వ్యాపారులతో సత్సంబంధాలు పెంచుకునే స్వతంత్రత ఉన్న వ్యక్తిగా తనకున్న అతి బలమైన ఆయుధం అనే విషయాన్ని పార్టీలు పరిశీలిస్తున్నాయి. ఏదేమైనా చీరాలపై బీసీ అభ్యర్థినే గెలిపించాలని ప్రజలలో దృఢమైన పట్టుదల ఉన్న విషయం రాజకీయ పార్టీలు ఇప్పటికే పసిగట్టిన విషయం అందరికి తెలిసిందే. రాజకీయ చైతన్యంలేని సామాజిక వర్గం నేత పాతపాటి అంజిబాబు ఓట్ బ్యాంకును ఆకర్షించగలుగుతాడా అనే ప్రశ్నకు తన రాజకీయ చరిష్మా నిదర్శనమిస్తుంది. 2009, 2014, 2019లో ఎన్నికలలో ఆయా పార్టీలకు రాష్ట్ర క్యాంపెనింగ్ కార్యదర్శిగా ఉంటూ ఆయా ప్రాంతాల అభ్యర్థులు గెలుపు కోసం విశేషంగా కృషి చేసిన విషయం అందరికీ తెలిసినదే. తానే బరిలో ఉంటే తన నియోజకవర్గంలో తన గెలుపు కోసం ఎంతటి కృషి చేస్తాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనే విషయాన్ని పలు రాజకీయ మేధావులు ఆయా పార్టీలకు సూచనలు ఇప్పటికే ఇచ్చారని తెలుస్తుంది.

ఇంటి పట్టాపై సర్వ హక్కులు మీవే: బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: జగనన్న ప్రభుత్వంలో ఇంటి పట్టాపై సర్వ హక్కులను అక్కా చెల్లెమ్మలకే కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేయించినట్లు దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి స్థల బదలాయింపు దస్తావేజు పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని దివంగత నేతలు వైఎస్ రాజశేఖరరెడ్డి, బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్ర పటాలను పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ జగనన్న ఓదార్పు యాత్రలో అక్కా చెల్లెమ్మ బాధలు తెలుసుకుని, వారు ఉండేందుకు ఇల్లు కావాలని, ముఖ్యమంత్రి కాగానే ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకునేలా పథకం రూపొందించి రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇల్లు నిర్మించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. దొనకొండ మండలంలో గత ఐదేళ్లలో అన్ని పథకాల ద్వారా సుమారు రూ.120 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. 750 ఇళ్ళ స్థలాలు కేటాయించి ఇప్పటికే 504 మందికి రిజిస్ట్రేషన్లు, 1100 ఇల్లులు మంజూరు చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన సెంటున్నర భూమి స్మశానంలా కూడా పనికి రాదంటూ చంద్రబాబు అవహేళన చేశారని, ఆయనకు పేదల మీద ఎలాంటి ప్రేమ లేదంటూ విమర్శించారు. ఇంటి స్థలం ఇవ్వటమే కాక పూర్తి హక్కు కల్పిస్తూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన ఘనత కేవలం వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. నవరత్నాల ద్వారా ఎన్నో పథకాలను అందించిన జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు మీరంతా ఆదరించి తమను రానున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో సమస్యలను జగనన్న దృష్టికి తీసుకెళ్తానని, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, మండలంలోని ప్రతి చెరువు నింపి సురక్షిత తాగునీరు ప్రతి ఇంటికి అందించేలా కృషి చేస్తానంటూ శివన్న వివరించారు. జడ్‌పీ ఛైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రతి మహిళ ఎదుగుదలకు జగన్‌మోహన్‌రెడ్డి అనేక అవకాశాలను సృష్టించారని, అందువలనే తాను సైతం జడ్‌పీ ఛైర్మన్‌గా సేవలందించే అవకాశం లభించింద న్నారు. రానున్న ఎన్నికల్లో తమ కుమారుడు శివప్రసాదరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కాపా రమణా రెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కె.గ్రేస్ దేవానంద్, తహసీల్దార్ సుజాత, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, సర్పంచ్ బీమినేని వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏడుకొండలు, కోఆప్షన్ షేక్.గఫార్, గుంటు అజయ్, బందారు రాజు, తాళ్లూరి నగేష్, కాలూరి రమణయ్య అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రూపులతో గుబులు... వలసలతో ఉత్సాహం



విశాలాంధ్ర-టంగుటూరు: సార్వత్రిక ఎన్నికలు అది కొద్ది రోజులలో జరగనున్న నేపథ్యంలో కొండపి నియోజకవర్గ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల్లో వలసలు ఊపందుకున్నాయి. పోటాపోటీగా పార్టీ కండువాలు కప్పి వారు పది మందిని పార్టీలో చేర్చుకుంటే, వీరు 15 మందిని చేర్చుకుంటూ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ నియోజకవర్గంలో రాజకీయ కాక పుట్టిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలవంతంగా కండువాలు కప్పి పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని, ఆ పార్టీలో ఉండే రెండో గ్రూపు వారు ఆదిమూలపు సురేష్ వద్ద కండువాలు కప్పుకుంటున్నారని కొండపి ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు చెప్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల వ్యవహారం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్‌కు తలనొప్పిగా మారాయి. వర్గాలు వర్గాలుగా కొండెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్‌ను కలుస్తున్నారు. ఇప్పటికే ఓ వర్గంతో ఆయన అంటి ముట్టనట్టు వ్యవహరిస్తూ మరొక వర్గంతో సన్నిహితంగా వ్యవహరిస్తున్నారని కొందరు కార్యకర్తలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. టంగుటూరులో ఇప్పటికే పార్టీ కార్యాలయం ఉండగా ఆదిమూలపు సురేష్ తో వెన్నంటి నడుస్తున్న కొందరు ఇంకొక పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం మండలంలో చర్చానియాంశమైంది. మరొక మాజీ నియోజకవర్గ సమన్వయకర్త పూర్తిగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు, నిన్న మొన్నటి వరకు తనతో పాటు నడిచిన ఆయన అనుచరులు కొందరు తెలుగుదేశంలోకి చేరారు. దీంతో ఆయన తీరు సొంత పార్టీకి కాకుండా ఏ పార్టీకి అయినా మద్దతు ఇస్తామన్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ గ్రూపులతో పార్టీ ఈసారైనా కొండపి నియోజకవర్గంలో గెలుస్తుందా అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుబులు అలుముకుంది. అధికార పార్టీలో గ్రూపులతో కొట్టుమిట్టాడుతుంటే, ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం ఈసారి కూడా కొండెపిలో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తులనే కాక తటస్థులను సైతం పార్టీలోకి చేర్చుకొని మెజారిటీ సాధించాలని ప్రణాళికలు సంసిద్ధం చేస్తున్నారు. మాగుంట శ్రీనివాసరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈసారి ఒంగోలు ఎంపీగా తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. దీంతో మాగుంట రాఘవరెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరడం దాదాపు ఖాయమైంది, ఇప్పటికే కొండెపి నియోజకవర్గంలో మాగుంట శ్రీనివాసరెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్న వైసీపీ కార్యకర్తలు కొందరు పార్టీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. మాగుంట రాఘవరెడ్డి తెలుగుదేశం పార్టీలోకి అధికారికంగా చేరిన మరుక్షణం వైకాపా నుండి వలసలు జోరు అందుకొని ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. శంఖారావం కార్యక్రమానికి నారా లోకేష్ టంగుటూరుకు వస్తున్న నేపథ్యంలో ఆయన సమక్షంలోనే తెలుగుదేశం పార్టీలోకి చేరికల కార్యక్రమాన్ని భారీగా ఏర్పాటు చేయనున్నారు. వలసలతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపి అధికార పార్టీకి చెమటలు పట్టించాలని తెలుగుదేశం పార్టీ భావిస్తుంది. మాగుంట పార్టీ మార్పు కొండెపి నియోజకవర్గంలో గెలుపోటములపై ప్రభావం చూపించవచ్చని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది.

జనసేన, టీడీపీ విజయానికి కృషిచేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: జనసేన, టీడీపీ పార్టీలు సమన్వయంతో పనిచేసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకుమార్ తెలిపారు. స్థానిక అద్దంకి నాంచారమ్మ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో అధిక కుటుంబాలు జనసేన పార్టీలో చేరగా...విజయకుమార్ వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, ప్రజలు జనసేన, టీడీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిందని, అరాచక పాలనతో అధమస్థాయికి రాష్ట్రం చేరుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో శంకరశెట్టి చిరంజీవి, కారంపూడి సందీప్‌తేజ, విన్నకోట అజయ్, రంగిశెట్టి ఆంజనేయులు, నారిశెట్టి మల్లికార్జునరావు, ఒగ్గిశెట్టి నరసింహం, బోగాది మోహన్, ఆకుల వెంకటేశ్వరరావు, లగడపాటి నాగరాజు ఉన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: సిద్ధం సభను విజయవంతం చేయాలని వైసీపీ ఇన్‌చార్జి యడం బాలాజీ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం సిద్ధం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభ ఈనెల 10న జరుగుతుందని, అధికంగా పాల్గొనాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపిపిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఫలించిన తాటిపర్తి చంద్రశేఖర్ కృషి

ట్యాంకర్ బిల్లులను చెల్లించిన ప్రభుత్వం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : గత కొంతకాలంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి ట్యాంకర్ బిల్లుల సమస్యను, నిర్వాహకుల ఇబ్బందులను నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించాక పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ సమన్వయకర్త, అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కృషితో నేడు ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లించడం జరిగింది. చెప్పినట్లుగా బిల్లులు చెల్లించిన ప్రభుత్వానికి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేసిన చంద్రశేఖర్ నిబద్ధతపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలు ఉండాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్లు సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలను ఉంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.పట్టణంలోని బాపట్ల ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలోని 5 పోలింగ్ కేంద్రాలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. సంబంధిత పాఠశాల,కళాశాల భవనాలలో ఆయన కలియ తిరిగారు. ర్యాంప్ వంటి సౌకర్యాలపై అధికారులతో ఆయన మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. పార్లమెంటు, ఏపీ శాసనసభ 2024 సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం కసరత్తు చేస్తుందన్నారు. సమస్యాత్మక,తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టమన్నారు.ఒకే ప్రాంతంలో 3 లేదా 5 కేంద్రాలకు మించి పోలింగ్ కేంద్రాలు ఉంటే పూర్వ పరిస్థితులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభావితం చేసిన సంఘటనలు,గత ఓటింగ్ సరళి ఆధారంగా సదరు పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించాలన్నారు.అలాంటి కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కొరకు ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు.రిజర్వ్ ఈవీఎంలు, మాక్ పోలింగ్ ఈవీఎం యంత్రాలను భద్రపరచడానికి జిల్లా కేంద్రమైన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో స్ట్రాంగ్ రూమ్‌లను సిద్ధం చేయాలన్నారు.ఆ పాఠశాల ఆవరణలోనే 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ, పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపట్నంలో నిర్వహించిన రక్తదానం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.బ్లడ్ గ్రూపు తెలుసుకోవడంతో చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ప్రాణపాయస్థితిలో, అత్యవసర సమయాల్లో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడంతో వారి ప్రాణాలను కాపాడగలిగిన వారమవుతామన్నారు. నిజాంపట్నం రెడ్ క్రాస్ చైర్మన్ కె.గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 24 మంది రక్తాన్ని దానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య, సభ్యులు కరిముల్లా, ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ డి.బసవరాజు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఉప సర్పంచ్ మార్కండేయులు, కొల్లిపర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాపు జేఏసీ నియోజకవర్గ కన్వీనర్‌గా చింతల

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గ కాపు జేఏసీ యువజన కన్వీనర్‌గా మండలం లోని చావలి గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వరరావు నియ మితులయ్యారు. ఈ మేరకు కాపు రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపు సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. వెంకటే శ్వరరావు నియామకం పట్ల మార్కండే యులు, తోట వెంకట సుబ్బారావు, గాజుల సాంబశివరావు, శ్రీని వాసరావు, మల్లేశ్వరరావు, సుబ్బారావులు అభినందనలు తెలిపారు.

సింగరకొండ తిరునాళ్ళను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : సమిష్టి సమన్వయంతో సింగర కొండ తిరునాళ్ళను విజయవంతం చేయాలని చీరాల ఆర్డీవో జి.సూర్య నారాయణరెడ్డి వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఈనెల 23నుంచి 25 వరకు జరగనున్న సింగరకొండ శ్రీలక్ష్మీ నరశింహస్వామి, శ్రీప్రసన్నాంజ నేయస్వామి 69వ వార్షిక తిరు నాళ్ళ ఏర్పాట్లపై చర్చించేందుకు మంగళవారం సింగరకొండలోని టిటిడి కళ్యాణ మండపం నందు తిరునాళ్ళ సమన్వయ కమిటి సమావేశం జరిగింది. సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తిరునాళ్ళకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చీరాల డిఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ శాఖ పరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ ఇఇ ఎన్.మస్తాన్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం తిరునాళ్ళ గోడపత్రికలను అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో లక్ష్మీనరశింహస్వామి దేవస్థానం ఈవో కోటిరెడ్డి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

వైసీపీ ఇన్‌చార్జి తాడిపత్రి చంద్రశేఖర్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నేడు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్య క్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సీఎం పర్యటన ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల కల నెరవేరే సమయం ఆసన్నమైందని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. యర్రగొండ పాలెం నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సిద్ధం సభకు భారీగా తరలి రండి

వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్

విశాలాంధ్ర- వెలిగండ్ల: మేదరమెట్ల‌లో జరుగు సిద్ధం సభకు భారీగా తరలిరావాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేదరమెట్లలో ఈనెల పదవ తేదీ జరుగు సిద్ధం సభలకు మండల ప్రజలు భారీగా తరలిరావాలని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన జగనన్న వారి కొరకు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుని ఇచ్చిన మాట కొరకు ప్రతినిత్యం ప్రజా సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత: రామగోపాలపురం గ్రామానికి చెందిన బొబ్బ మల్లేశ్వరి పాము కాటికి గురై చికిత్స పొంది కోలుకున్న అనంతరం ఆమెకు 1,40,000 వేల రూపాయలు దద్దాల నారాయణ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, కటికల వెంకటరత్నం, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, బల్లవరం సర్పంచ్ చిలకల కోటేశ్వరమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, చిలకల నారాయణరెడ్డి, దాదా సోమయ్య, పొణ్యం మురళి పాల్గొన్నారు.

జయహో బీసీ సభకు తరలిన శ్రేణులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మంగళగిరి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జయహో బీసీ సభకు ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పెద్ద యెత్తున తరలి వెళ్లారు. కారులు, బస్సులు తదితర వాహనాలలో తెదేపా నాయకులు,కార్యకర్తలు చీరాల నుండి బయలుదేరారు. కొండయ్య మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి తెదేపా పెద్దపీట వేసిందన్నారు. బీసీలకు రాజకీయ సాధికారతను కల్పించి, వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించిన ఘనత తెదేపాదే నన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీ,జనసేన పార్టీల ఆధ్వర్యంలో తిరుగులేని విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

అభివృద్ధిని ఆదరించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గ అభివృద్ధికి తనను ఆదరించాలని గుడ్ మార్నింగ్ చీరాల కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులను వాకర్స్‌ను కలిసి వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ హైస్కూల్ గ్రౌండ్,పార్కులతో పాటు నియోజకవర్గం ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి, కరణం వెంకటేష్‌ల సారధ్యంలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ జైసన్ బాబు,కౌన్సిలర్స్, వాకర్స్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - బల్లికురవ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలపై ప్రత్యేక నిగా ఉంచినట్లు సంతమాగులూరు సిఐ నరసింహారావు అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన బల్లికురవలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు.ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో గ్రామాలలో ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా మద్యం అమ్మిన తాగి అల్లరి సృష్టించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతియుత వాతా వరణానికి ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈయన వెంట ఎస్సై నాగ శివారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ హెచ్చరించారు. సముద్రతీర గ్రామమైన రామాపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన జీవన ప్రమాణాల కోసం వ్యసనాలను విడనాడాలని సూచించారు.గతంలో జరిగిన అవాంఛనీయ సంఘటనలపై పదహారు కేసులు నమోదు చేయబడి ఉన్నాయని,మరల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు జరుగుతాయని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు.ఎన్నికలలో మంచివారిని గెలిపించుకోవాలని సూచించారు. మత్స్యకార గ్రామాల్లో పెద కాపులు అందరినీ ఐకమత్యం గా ఉంచేలా కృషి చేయాలన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే మంచివాళ్ళకి రక్షణ కల్పించి చెడ్డవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంచి అలవాట్లతో,పిల్లలను విద్యాధికులుగా చేసి మెరుగైన జీవన విధానాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఈపురుపాలెం ఎస్సై ఎంవి శివకుమార్, సిబ్బంది,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ బహిరంగ సభకు తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - యద్దనపూడి : గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహిస్తున్న జయహో బిసి సభకు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు మండలంలోని యద్దనపూడి, గన్నవరం,పూనూరు,పోలూరు,జాగర్లమూడి,యనమదల, అనంతవరం, విజంనంపాడు,తదితర గ్రామాల నుండి బీసీ తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు కార్యకర్తలు బీసీ సభకు భారీగా తరలి వెళ్ళినారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బీసీలకు సరైన న్యాయం జరిగిందని, తెలుగుదేశం పార్టీ బీసీల అభ్యున్నతికి వారి సంక్షేమానికి పెద్దపేట వేసిందన్నారు.బీసీలకు వైసిపి ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని తెలిపారు. నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్,ఈరవనేనీ వాసు, సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ, పటాన్ మస్తాన్ వలి, సుభాని బాబు యల్లయ్య సలాం, ఖాసిం తదితరులు తరలివెళ్లారు.

అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - బాపట్ల : మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బాపట్ల 6వ వార్డు 55వ బూత్‌లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్రవర్మ ఆదేశాల మేరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని మహిళా నాయకులతో కలిసి న్యూ ఓట్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మస్తాన్ వాలి,షేక్ యస్ దని,పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం ఇవి రెండు చంద్రబాబు తోనే సాధ్యమని అంతేకాదు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నరేంద్ర వర్మ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. యువతకు మీ మొదటి ఓటు తెలుగుదేశం పార్టీకి వేసి నరేంద్ర వర్మని ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి ఝాన్సీ రాణి, దగ్గుమల్లి రాణి, నజ్మా తదితరులున్నారు.

బాల్య వివాహాలు నేరం

విశాలాంధ్ర - యద్దనపూడి : ఆడపిల్లలకు బాల్యవివాహాలు నేరమని సూపర్వైజర్ సుజాత,మహిళ పోలీస్, బి.జ్యోతి అన్నారు.స్థానిక ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమంతమైన సమాజ నిర్మాణానికి మహిళల పాత్ర ముఖ్య మైనదన్నారు. మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, హేమలత, దేవరాణి, నాగమ్మ ఎస్సీ కాలనీలోని తల్లులు పాల్గొన్నారు.

శరవేగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామములో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు గ్రామాలలో పారిశు ద్ధ్య కార్యక్రమాలు గ్రామ సర్పంచులు దూళిపాళ్ల బుల్లిరామయ్య ఆధ్వర్యంలో శరవేగంగా చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలోని దుకాణ యజ మానులకు పరిసరాల పరిశుభ్రతపై పంచాయితీ కార్యదర్శి సీతమహాలక్ష్మి అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్త కుప్పలు వెయ్యకుండా ప్రతి ఒక్కరూ డస్ట్ బిన్నులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

భవిత కేంద్రానికి దాతలు సహకారం మరువలేనిది

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక ఎంపీపీ పాఠశాల (సత్రంబడి)సందు ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు శిక్షణ ఇస్తున్న భవిత కేంద్రానికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని బాపట్ల జిల్లా ఐ.ఈ.కో ఆర్డినేటర్ మాట్లా జ్యోత్స్న అన్నారు. మంగళవారం అద్దంకి భవిత కేంద్రాన్ని జ్యోత్స్న ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలోని ఉపాధ్యా యుల, విద్యార్థుల రిజిష్టర్లు, రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. జ్యోత్స్న మాట్లాడుతూ అద్దంకి భవిత కేంద్రం జిల్లాలో ఒక మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తులో ఈకేంద్రం మరింత అభివృద్ధి పథంలో ముందుండాలని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గంగాధరరావు,ఉపాధ్యాయులు కొంగల శ్రీను,పాలపర్తి యోనా తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో ప్రపంచ జ్ఞానాన్ని పెంచుకోండి

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులు వేసవి సెలవుల్లో క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆంధ్రరత్న మునిసిపల్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.సాల్మన్ రాజు అన్నారు. పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఆర్గనైజేషన్ వారు రూ.30 వేల విలువ చేసే పుస్తకాలను మంగళవారం అందజేశారు. ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొర్రపాటి సుధాకర్, ప్రధానోపాధ్యాయులు సాల్మన్ రాజులు మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిపోతున్న ఈ సమయంలో విద్యార్థులు పుస్తకాలను చదవడం ఒక వ్యసనంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, స్టాఫ్ సెక్రటరీ వై.గాంధీ, కే.రాజేంద్రప్రసాద్, మంత్రి కృష్ణ మోహన్, టి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై మంత్రిని కలిసిన టీచర్స్ గిల్డ్ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపిటిజి నాయకులు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను మంగళవారం కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్, తెలుగు మరియు హిందీ పీఈటీలకు పదోన్నతి సౌకర్యం, ఎయిడెడ్ ఉపాధ్యా యులకు ఆరోగ్యకార్డులు మంజూరు చేయించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఆర్థిక కార్యదర్శి కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిట్టమీదిపల్లెలో ఇంటింటికీ టీడీపీ

విశాలాంధ్ర-కొమరోలు : బ్రాహ్మణపల్లి పంచాయతీ మిట్టమీదిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో అధికారంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, గిద్దలూరు నియోజకవర్గంలో ముత్తుముల అశోక్‌రెడ్డి ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగుంట్లలో ఇంటింటికీ టీడీపీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో ఇంటిటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో అధికారంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గిద్దలూరు నియోజకవర్గంలో ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది అని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ బొద్దు రంగయ్య, కృష్ణమోహన్ రెడ్డి, పంకు మోహన్, వెంకటేశ్వరరెడ్డి, శివ శంకర యాదవ్, గోపాలకృష్ణ, మందా ఇజ్రాయెల్, ప్రకాశం, విజయ్, మోష, తిమోతి, అబ్రహం, శాంతయ్య, వెంకటయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సంబంధించిన విషయాలపై అవగాహన కలిగించేలా రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. బేటీ బచావో - బేటీ పఢావో' గర్భస్థ ఆడశిశువులను కాపాడుదాం బంగారు సమాజాన్ని నిర్మిద్దాం ఆడపిల్లల్ని బ్రతికించు ఆడపిల్లల్ని చదివించు అనే నినాదాలతో పోస్టర్‌ను రూపొందించారు.

దళితుల భూమి కబ్జా చేసిన అగ్ర కులాలపై కేసు పెట్టని సీఐ

విశాలాంధ్ర-ఒంగోలు: మోదేపల్లిలో దళిత మహిళ భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన అగ్రకుల నిందితులపై అద్దంకి సిఐ కృష్ణయ్య క్రైమ్ నెంబర్ 90/24 గా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 20న ఘటన జరిగితే మార్చి 4న కేసు నమోదు చేశారు. మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ఆధ్వర్యంలో ఆబోతు విమలమ్మ, ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం అద్దంకి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ తీసుకున్నారు. ఈ సందర్భంగా దారా అంజయ్య మాట్లాడుతూ, నేరం జరిగి 14 రోజులైనా అద్దంకి సీఐ కృష్ణయ్య ఎస్సీ ఎస్టీ యాక్టులో లేని రూల్స్ చెప్పి, కేసు నమోదు చేయలేదన్నారు. బాధితులు ఈ విషయాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నీలం నాగేంద్ర రావు సీఐ కృష్ణయ్యతో మాట్లాడారన్నారు. ఒకే వివాదంపై, ఒకే బాధితుడు రెండు వేర్వేరు సందర్భాల్లో ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించి రెండో సారి ఇచ్చే ఫిర్యాదుపై ఎస్సీ ఎస్టీ కేసు కట్టకూడదని అద్దంకి సీఐ కృష్ణయ్య కొత్త చట్టం చెప్పారన్నారు. 107 కింద బైండోవర్ చేపిస్తానని ఒకసారి, ట్రెస్ పాస్ కింద కేసు కడతానని మరోసారి చెప్పారన్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌తో పాటు ఎస్సీ ఎస్టీ యాక్ట్ వస్తుందని, పంట నష్టం ఫోటోలు కూడా సీఐకి ఇచ్చి కేసు నమోదు చేయాలని నాగేంద్ర కోరారన్నారు. లీగల్ ఒపీనియన్ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు పంపిస్తానని సీఐ కృష్ణయ్య కాలయాపన చేశారన్నారు. దీంతో నీలం నాగేంద్ర బాధితురాలు విమలమ్మని తీసుకొని ఈనెల 1న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్‌తో కేసు పూర్వాపరాలు, సీఐ కృష్ణయ్య వైఖరి గురించి మాట్లాడి కేసు నమోదు చేయించాలని కోరారన్నారు. స్పందించిన ఎస్పీ చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్‌ని కేసు నమోదు చేయించాలని ఆదేశించారన్నారు. చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఫోన్లో అద్దంకి సీఐ కృష్ణయ్యను ఎస్సీ ఎస్టీ కేసు ఎందుకు కట్టలేదని ప్రశ్నిస్తే, పీపీ ఒపీనియన్ కోసం లెటర్ రాశానని చెప్పగా, పీపీతో నీకేం పని, పీపీని నాతో మాట్లాడించమని, ఎస్సీ ఎస్టీ కేసు రెండోసారి కట్టకూడదని రూల్స్ ఏమైనా ఉన్నాయా? అని నిలదీసారన్నారు. డీఎస్పీ దగ్గర కూడా సీఐ కృష్ణయ్య అగ్ర కుల నిందితులకు వత్తాసు పలికి, క్రిమినల్ కేసు కట్టకుండా, భూ కబ్జాని భూ వివాదంగా మలిచి చీరాల ఆర్డీఓ కోర్టుకు పంపిస్తున్నానని అద్దంకి సీఐ కృష్ణయ్య చెప్పారన్నారు. ఆదివారం ఒంగోలు వచ్చిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాదును కలిసి కృష్ణయ్య వైఖరిపై ఫిర్యాదు చేశానన్నారు. స్పందించిన చైర్మన్ విక్టర్ ప్రసాద్ సీఐ కృష్ణయ్యకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు. ఒకే ఫిర్యాదుదారు రెండు కేసులు పెట్టకూడదని చెప్పావంట, ఏ రూల్ ప్రకారం కేసు కట్టకూడదో తనకు చెప్పాలని చైర్మన్ సీఐను అడిగారు. తాను స్వతహాగా లాయర్నని, తనకు రూల్స్ తెలుసని, కేసు కట్టి ఎఫ్ఐఆర్ తన ఆఫీస్‌కు పంపాలని ఆదేశించారన్నారు. దీంతో 14 రోజుల పాటు అగ్ర కుల నిందితులపై కేసు కట్టకుండా అడ్డుపడిన అద్దంకి సీఐ కృష్ణయ్య, దళిత నేత నీలం నాగేంద్ర రావు ఫిర్యాదు, ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ఆదేశాలతో గత్యంతరం లేక ఆబోతు విమలమ్మ పొలంలో పంట ధ్వంసం చేసిన ఆలోకం హరిబాబు తదితరులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారన్నారు. అద్దంకి పోలీస్ స్టేషన్ ముందు బాధితులు విమలమ్మ, ఆమె భర్త వెంకటేశ్వర్లు, దళిత నాయకులు కాకుమాను రవి, రంజిత్, యరమోతు నారాయణ, యరమాల శ్రీను, ముంత గురవయ్య, పరికూటి రాజేష్ తో కలసి అంజయ్య ఎఫ్ఐఆర్ కాపీని విలేకరులకు చూపించారు.

ఘనంగా షాదీ ఖానా ప్రారంభం

విశాలాంధ్ర- ఒంగోలు: మా ప్రభుత్వం ఈ షాదీ ఖానా అభివృద్ధి కోసం ఖర్చుపెట్టింది అక్షరాల నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలని బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలియచేశారు. షాదీ ఖానా భవనాన్ని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. బాలినేని రాక సందర్భంగా మైనారిటీ సోదరులు ఘన స్వాగతం పలికారు. బాలినేని మాట్లాడుతూ టిడిపి నాయకులకు నిజాలు మాట్లాడే అలవాటు లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి షాదీఖానాకు ఒక ఎకరా స్థలాన్ని కేటాయించారని, అప్పుడు షాదీ ఖానా నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు వెచ్చించారని, ఆయన చనిపోయిన తర్వాత కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల వైఎస్ఆర్సీపీ పార్టీలో చేరానని, తర్వాత ఏర్పడ్డ టీడీపీ ప్రభుత్వం షాదీ ఖానాకు కేవలం కోటిన్నర మాత్రమే ఖర్చు చేసిందని. ఎలక్షన్ల ముందు మొండి గోడలతో హడావిడిగా ప్రారంభించారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడున్నర కోట్ల రూపాయలు షాదీ ఖానా భవన అభివృద్ధికి వెచ్చించామన్నారు. నేను చెప్పినవన్నీ నిజాలు కాకపోతే దేనికైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. టిడిపి నాయకులకు అబద్దాలు చెప్పటానికి ఒక హద్దు ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద షాదీ ఖానా భవనం ఎక్కడ లేదన్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముస్లిం సోదరులకు చాలా చేశానని చెబుతున్నాడని. కరోనా సమయంలో ఎక్కడ ఉన్నాడో చెప్పాలని తెలిపారు. కరోనా సమయంలో ముస్లిం సోదరులకు ఎవరు అండగా ఉన్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ షాది ఖానా భవనం చాలా అద్భుతంగా నిర్మించారని ఎంత ఖర్చైనా నిర్మాణం చేపట్టినందుకు మైనార్టీ సోదరులపై బాలినేని ఉన్న ప్రేమేందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తు తరాల కూడా ఉపయోగపడేలా అద్భుతంగా తీర్చిదిద్దారని స్పష్టం చేశారు. ముస్లిం సోదరులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడు చెప్పిన నా మైనారిటీ సోదరులు అని ఎక్కువగా చెబుతారని మైనారిటీ సోదరులంటే ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ప్రేమ అభిమానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, హుడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి. కమిషనర్ జస్వంత్ కమిషనర్ జస్వంత్. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్. హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు భాష. స్థానిక కార్పొరేటర్ బేతంచెట్టి శైలజ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు. వైఎస్ఆర్సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు జలీల్ ఖాన్. నగర అధ్యక్షుడు మున్నా. మాజీ సెన్సార్ బోర్డు సభ్యుడు షాజహాన్. షహుల్. నగర అధ్యక్షుడు కటారి శంకర్ గంటా రామానాయుడు. నజీర్. కార్పొరేటర్ ఇంతి జార్. ముస్లిం మత పెద్దలు. నాయకులు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు హాజరయ్యారు

దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - టంగుటూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య జన్మదిన వేడుకలు టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామన్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసేన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు, స్థానిక బొమ్మల సెంటర్లో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా టంగుటూరు ప్రధాన కూడలిలో ఉన్న జగజ్జీవన్ రావు, అంబేద్కర్, జ్యోతిబాపూలే, పోతుల చెంచయ్య మరియు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దామచర్ల సత్య మాట్లాడుతూ కార్యకర్తల నడుమ జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు, అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డోల బాల వీరాంజనేయ స్వామిని ఈసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని హ్యాట్రిక్ సాధించాలన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కామని నాగశ్రీను, జనసేన టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు, జనసేన నాయకులు మరిపూడి చంద్రశేఖర్, విశ్వ, టంగుటూరి వెంకటకృష్ణ, టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : సృష్టికి మూలం మహిళ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని కనిగిరి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిత సెల్ సహకారంతో మండల న్యాయ సేవాధికార సంస్థ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల అవసరాలు, కష్టాలు తెలుసుకొని వాటికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు మానసికంగా పోరాటం చేస్తూనే ఉంటారని, మహిళలను శారీరక, మానసిక హింసలకు గురిచేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. సిడిపిఓ పి. సరోజిని మాట్లాడుతూ లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించడంలోని ఉద్దేశమని అన్నారు. డా. జయకుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళా అభివృద్ధిపై అవగాహన కలిగించారు.హాజరైన వక్తలు మహిళా హక్కులు,బేటీ బచావో బేటీ పడావో, బాల్య వివాహాల నిషేధ చట్టం,పి.సి.పి. ఎన్.డి.టి చట్టం,బాలికల లైగిక వేధింపులు నిరోధక చట్టాలపై అవగాహన కలిగించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషారాణి,ఇంగ్లీష్ అధ్యాపకులు మహిళా సాధికారత కోఆర్డినేటర్ జయ కుమారి సిడిపిఓ. సరోజిని,ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు పార్వతి, పద్మజ, జరినా బేగం, ధనలక్ష్మి, సుమతి,మల్లేశ్వరి లను శాలువ,పూల దండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ బి సి సి జిల్లా సభ్యులు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మైనార్టీ కుటుంబాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కంభం పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన షేక్ ఖాజా మొహిద్దిన్, షేక్ మున్నా, షేక్ బాబు, షేక్ షంషీర్, షేక్ ఖాదర్బాషా, షేక్ కరిముల్లా, షేక్ ముస్తఫా, షేక్ ఖాజావలీర్, సయ్యద్ రసూల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ షబ్బీర్ అలీ, షేక్ బాబు, షేక్ అబ్దుల్ సత్తార్, షేక్ ఫయాజ్ మరియు టీడీపీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లికార్జున, నూరుల్లా ఖాద్రి, జిలాని, గుర్రం రాజు, మురళీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్‌కు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కనిగిరి : విద్యుత్ శాఖలో నాలుగున్నర ఏళ్లుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌కు ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని కనిగిరి డివిజన్ మీటర్ రీడర్స్ అధ్యక్షులు పి. పిచ్చయ్య, కనిగిరి నియోజకవర్గ ఏఐటియుసి ఉపాధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కనిగిరి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడి ఉమాకాంత్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నాలుగున్నర ఏళ్లుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సిబ్బందికి ప్రభుత్వం నెలలో 12 రోజులు పని దినాలు ఉండే విధంగా ఓపెన్ చేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. మార్చి నెల నుంచి ఈ విధానం అమలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కనిగిరి మీటర్స్ రీడర్స్ యూనియన్ నాయకులు ఎలీషా ,ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పోరాట యాత్ర

విశాలాంధ్ర- టంగుటూరు: స్థానిక టంగుటూరు లోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కొండెపి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు సతీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు రావాలంటే రాబోయే ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు బిజెపికి బీ టీంలుగా తయారయ్యాయి అన్నారు. వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి ప్రత్యేక హోదాను తుంగలో తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి భాస్కర్ రెడ్డి, కాకర్లపూడి వేణు, ఈమని కోటేశ్వరరావు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ది ఉర్దూ స్టూడెంట్స్ అండ్ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. మంగళవారం విజయవాడ అరండల్‌పేటలోని ఏపీజే అబ్దుల్ కలామ్ యంసీ ఉర్దూ హైస్కూల్ ప్రాంగణంలో ఫౌండర్ ఖాదర్ షరీఫ్ ఆశీస్సులతో అంజద్ హుస్సేన్ , సెక్రటరీ యండీ.హుస్సేన్ అధ్యక్షతన విద్యార్థులకు ప్రోత్సాహకాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాకీర్ హుస్సేన్ హాజరయ్యారు.

పొగాకు దొంగల హల్‌చల్..!

విశాలాంధ్ర-పీసీపల్లి: మండలంలో పంట పొలాల్లో పొగాకు దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా రైతన్నలు ఆరుగాలం కష్టించి శ్రమించి వేసుకున్న పంటలను యథేచ్ఛగా దొంగలిస్తూ రైతన్నలను నట్టేట ముంచుతున్నారు. మండలంలో రైతు సోదరులు అధిక శాతం పొగాకు పంటలను పండిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు మహిళలు పొగాకు చేనులో పందుగుళ్ల వేరెందుకు వెళ్లి పచ్చి పొగాకును కూడా దోసుకుంటూ అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. అన్నదాతలకు.. నేలే సర్వస్వం. భూమాతను నమ్ముకొని అనేక రకాల పంటలు పండిస్తుంటారు. అలా పండించిన పంటలలో పొగాకు పంటకు గత రెండు సంవత్సరాలుగా డిమాండ్ ఏర్పడింది. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పోయినా, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం వచ్చినా అప్పులు చేసి మరీ పంటలు వేస్తుంటారు. అతివృష్టి, అనావృష్టిల కారణంగా.. పండించిన పంటకు ఆశించిన ఆదాయం అందదు. నష్టాలు భరించలేక పొలాలు తాకట్టు పెట్టడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటివి నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఒక ఎకరాకి రూ.50 వేల నుంచి 60 వేల వరకు పెట్టుబడి వెచ్చించి పొగనాట్లను నాటి సుమారుగా ఐదు ఆరు కిలోమీటర్ల దూరం నుండి 300 నుంచి 400 పైపులతో పదరాని పాటుపడుతూ రెండు తడులు నీటిని పొగాకు పంటలకు కట్టుకొని తీరా కొట్టు వేసేసమయానికి దొంగల బెడద ఎక్కువ కావడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

రైతులను లెక్కచేయని పొగాకు దొంగలు

పంటచేలల్లో పొగాకును దొంగలు ఎత్తుకెళ్లిపోతు న్నదంతో రైతు సోదరులు తమ పంట పొలాలకు కాపలావెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మా పంట పొలాల్లో పొగాకు ఎందుకు దొంగలిస్తున్నారని సదరు వ్యక్తులను మహిళ లను రైతులు ప్రశ్నిస్తే రైతులకు అడ్డం తిరుగుతూ ఇష్టా నుసారంగా మాట్లాడుతున్నారని రోజుకు సగటున ఒక్కో పంటసేలో 10 నుంచి 15 మంది మహిళలు సంచరిస్తూ పొగాకును దొంగలిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పొగాకు దొంగలను నిలువరించాలని రైతులు వేడుకుంటున్నారు.

పెట్టుబడి కూడా రావటం లేదు

చెన్నుపాటి వెంకట్రావు, రైతు, పెద అలవలపాడు

నేను 20 ఎకరాలలో పొగాకు పంటను వేశాను. ఒక్కో ఎకరానికి రూ 50 వేల నుండి 60 వేల వరకు పెట్టుబడి పెట్టి పంటను పండించాను. కొంతమంది వ్యక్తులు, మహిళలు పొగాకు చేనులో రాత్రి వేళల్లో తెల్లవారు జామున సంచరిస్తూ పొగాకును దొంగలిస్తున్నారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు మా పొగాకు చేనుదగ్గరికి వెళ్లేసరికి దాదాపుగా 10 నుంచి 15 మంది మహిళలు పొగాకు చేలో సంచరిస్తు పచ్చి పొగాకును మూట్లలో కట్టుకొని నన్ను చూసి పరార య్యారని ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన పంటను దొంగలు దోసుకెళ్ళడంతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితులు లేవని ఇలాగైతే రైతన్నలు పరిస్థితి ఏమిటని ఆత్మహత్యలే శరణ్యం అంటూ రైతు వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు.

- పొలాల్లో పంట మాయం
- నట్టేట మునుగుతున్న రైతన్న

నట్టేట ముంచుతున్న పొగాకు దొంగలు

చెన్నుపాటి రమణయ్య, రైతు

పొగాకు దొంగలు రైతులను నట్టేట ముంచుతున్నారని సాగునీరు లేక తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన పొగాకు పంటలను దొంగల చేతిలో పెట్టాల్సి వస్తుందని పంట చేతికొచ్చే సమయంలో వివిధ రకాల వైరస్‌లతో తెగుళ్లతోటి పూర్తిగా నష్టపోయామని వచ్చిన అరకొర పంటతో కనీసం పెట్టుబడిన వస్తుందని ఆశించామని ఆ పంటను సైతం రాత్రి వేళల్లో దొంగలు దోచుకెళ్తుండడంతో పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పొగాకు దొంగలను నిలువరించాలని పెద అలవలపాడు గ్రామానికి రైతు చెన్నుపాటి రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : గ్రామీణ ప్రాంతా ల్లో సేవలు అభినందనీయం నియోజకవర్గ వైఎస్సార్ సిపి నాయకులు మాజీ ఎంపీపీ ముహార్తాల సుబ్బారెడ్డి అన్నారు, మండలం లోని 6 గ్రామంలో వీర్ బ్యాక్ హెల్త్ ఇండి యా లిమిటెడ్ వారి సౌజన్యంతో గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేశారు. మంగళవారం గ్రామంలో నడిబొడ్డున ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ కంపెనీ దిలీప్ పూనే, ఆర్ఎంజ సిరాజుద్దీన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేయడం జరుగుతుందని. అందులో భాగంగా మధు మెడికల్ ఏజెన్సీ యాజమాని నరసరావుపేట నాగ మోహన్ రెడ్డి ఈ గ్రామంలో ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని. వారు తెలిపారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధుల సహకారంతో గ్రామంలోని 5000 మంది కి ఉచితంగా మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. కంపెనీ ప్రతినిధులు ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిచ్చయ్య గ్రామ పెద్దలు వీర నారాయణరెడ్డి నాసరయ్య వెంకట్రావు బ్రహ్మరెడ్డి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి కళాకారిణి శ్రీవైష్ణవికి స్వాగతం

విశాలాంధ్ర-పుల్లలచెరువు: ప్రకాశం జిల్లాలోని పుల్లలచెరువు మండల కేంద్రమైన పుల్లలచెరువుకు చెందిన కొర్లకుంట జానకి రఘు, శ్రీవల్లి (టీచర్) కుమార్తె కొర్లకుంట శ్రీ వైష్ణవి మాలమాల ప్రాంతంలో పల్లె ప్రాంతం నుండి దేశ విదేశాల వరకు ఎదిగి తన కూచిపూడి నృత్యమే ధ్యేయంగా కష్టపడి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శన చేసి ఇతర దేశాల్లో కూచిపూడి ప్రదర్శన ఇచ్చే స్థాయికి ఎదిగింది, ఫిబ్రవరి 7నుండి మార్చి 7వ తేదీ వరకు ఆరు దేశాల్లో 10 సిటీలలో,జర్మనీ, నెదర్లాండ్స్, స్వీడన్, ఫైన్ ల్యాండ్,మరియు బెల్జాం , ఇండియన్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీ) లో సభ్యత్వం పొందిన వైష్ణవి వివిధ దేశాలలో కూచిపూడి నృత్యం రూపకంలో దేశ విదేశాల్లో ప్రదర్శించి ఇతర దేశాల ప్రధాన మంత్రులు అధికారులు చేత అనేక అవార్డులు పొందిన వైష్ణవి, కార్యక్రమంలో భాగంగా వర్క్ షాప్ తెలుగు బాల లేవరా పిల్లలకు భారత దేశ తెలుగు సాంప్రదాయాలను తెలుగు కథలను చరిత్రలను ఆదేశం పిల్లలకు ప్రత్యేకమైన క్లాసులు కూడా నిర్వహించారు. అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలను ఉత్తేజపరిచే విధంగా కళారూపం ఆకర్షించే విధంగా డిడి చానల్స్‌లో కూడా యాంకర్‌గా పనిచేసిన వైష్ణవి భారతదేశపు కలలు భారత అవునత్యాన్ని చాటి యూరోపియన్ టూర్ ముగించుకొని స్వదేశంగా వనానికి వస్తున్నటువంటి వైష్ణవికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

నేటి నుంచి పొగాకు వేలం ప్రారంభం

విశాలాంధ్ర-టంగుటూరు: బుధవారం నుండి టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రారంభించబడునని వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు చింతలపాలెం క్లస్టర్ గ్రామాలైన చింతలపాలెం దావగూడూరు గ్రామాల నుండి 18 బేళ్లు అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం టంగుటూరు బోర్డు పరిధిలోని 13,276.92 ఎకరాలు అనుమతి ఇవ్వగా రైతులు 17868 ఎకరాల్లో పంట సాగు చేశారు అన్నారు. 2023 24 సంవత్సరానికి 9.92 మిలియన్ కేజీల అనుమతి ఇవ్వగా రైతుల ప్రాథమిక అంచనా ప్రకారం 15.00 మిలియన్ల కేజీలు పండించారన్నారు. గత సంవత్సరం అత్యధిక ధర 284 రూపాయలు అత్యల్ప ధర 150 తొమ్మిది రూపాయలు సరాసరి ధర 222 రూపాయలుగా నమోదయిందని అన్నారు. రేపు ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమం తో వేలం ప్రారంభమవుతుందని సకాలంలో రైతులు రావాలని ఆయన తెలియజేశారు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర- కొమరోలు : మండలంలోని అలసందలపల్లి గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయప డ్డాడు. తీవ్రంగా గాయపడ్డ ద్విచక్ర వాహన దారుడిని స్థాని కులు 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. క్షతగాత్రుడు నంద్యాల జిల్లాకు చెందిన నాగభూషణంగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కొమరోలు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

జగన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల: పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం చేసేందుకు బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద గల ప్రాజెక్టుకు రానున్నారు. ఈ నేపథ్యంలో వెలుగొండ ప్రాజెక్టు వద్ద, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఫైల్ ఆన్ వద్ద, సొరంగాల వద్ద పర్యవేక్షిస్తున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్ జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కోసం సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో సాయపడుతుందని తెలియజేశారు. శ్రీశైలం జలాల నుంచి నీటి తరలింపు ప్రారంభం అయితే ఈ ప్రాంత ప్రజలకే కాకుండా నెల్లూరు కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లాలో 3.5 లక్షల ఎకరాలు, నెల్లూరులో 80 వేల ఎకరాలు, కడపలో 30 వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు వల్ల లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం ఈ ప్రాజెక్టు అని తెలిపారు. అనంతరం స్వర్గమార్గాల వద్ద ఫోటో ఎగ్జిబిషన్,హెలిప్యాడ్ స్థలాన్ని, ప్రాంతాలను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ల ఈ ప్రాంత ప్రజల కృషి ఫలితమే ఈ వెలుగొండ ప్రాజెక్టు అని తెలియజేశారు. ఈ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఏపీ స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దుగ్గంపూడి వెంకట్ రెడ్డి, దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, గంటవానీ పల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమరానికి సిద్ధం కండి : ఎంపీ

విశాలాంధ్ర - చీరాల : సార్వత్రిక సమరానికి సిద్ధం కావాలని పేద ప్రజల మనిషి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. రామకృష్ణాపురంలోని వైకాపా కార్యాలయంలో సిద్ధం సభ సన్నాహక సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపీ నందిగం సురేష్, వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ మార్చి10వ తేదీన మేదరమెట్ల సమీపంలో జరిగే సిద్ధం సభకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రజలకు మంచి చేసిన జగన్మోహన్ రెడ్డి గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టిన జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. నియోజకవర్గం నుండి సిద్ధం సభకు 25000 ప్రజలకు తగ్గకుండా వెళ్లి విజయవంతం చేద్దామన్నారు. మాట తప్పని ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకుందామని, అధికారం కోసం అబద్దాలు ప్రచారం చేసే మనిషి చంద్రబాబుపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజల పక్షానే ఉన్నానని, రానున్న ఎన్నికలలో కరణం వెంకటేష్‌ను, ఎంపీ నందిగం సురేష్‌ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,ఆసాది అంకాలరెడ్డి,కావూరి రమణా రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆయాలకు కనీస వేతనం ఇవ్వాలి: శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్: ప్రభుత్వ స్కూలు ఆయాలకు కనీస వేతనం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల డీఈఓలకు ప్రభుత్వ స్కూలు ఆయాల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు బత్తుల శామ్యూల్ జిల్లా డీఈఓకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ ఆయాలు 8 గంటల పైబడి పారిశుధ్య కార్మికులుగా పని చేస్తూ ఉన్నా ప్రభుత్వం వారిని ఆయాలుగా సంబోధిస్తూ వారు చేసే పనిని గుర్తించక అతి తక్కువ జీతానికి వారిని నియమించార న్నారు. ప్రభుత్వ స్కూల్లో పనిచేసే స్వీపర్స్ అందరూ మరుగుదొడ్లను,పాఠశాల ఆవరణలో క్లాస్ రూమ్‌లను పరిశుభ్రంగా చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 108 ప్రకారం రూ.11500 వారి జీతం పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి పియఫ్,ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలన్నారు. కరోనా కాలంలో 18 నెలలు జీతాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు రూ.6 వేలు ఇచ్చి వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతుందన్నారు. విద్యా కమిటీలు పేరుతో ప్రభుత్వ స్కూల్ ఆయాలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తూ వారిపై రాజకీయ వేధింపులు గురిచేస్తున్నారని తెలిపారు. మానవ హక్కులను ఉల్లంఘించే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రాజకీయ వేధింపులు, విద్యా కమిటీ చైర్మన్ వేధింపుల నుండి వారిని మినహాయించి వారికి సరైన రక్షణ కల్పించాలని కోరారు. పారిశుధ్య కార్మికులకి ఇచ్చే రూ.21 వేలు ఆయాలకు కూడా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే వీరి యొక్క ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్కూలు ఆయాల జిల్లా కన్వీనర్ జి. సుజాత, చీరాల కన్వీనర్ జొన్నాదుల భారతి, ఎ.స్.కె షహీన, ఎ.కె ఖరీం బేగం, కే.జ్యోతి, ఏఐటీయూసీ చీరాల అధ్యక్షులు అచ్యుతిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు: ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పానని, నేడు ఇళ్ల పట్టాలతోపాటు దంపతులకు బట్టలు కూడా పెట్టి ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. 2వ డివిజన్ ముక్తి నూతలపాడులో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన సతీమణి బాలినేని శశిదేవి కూడా హాజరయ్యారు. బాలినేని మాట్లాడుతూ 7 లేక 8 నెలల్లో టౌన్షిప్ అన్ని మౌలిక వసతులతో టౌన్ షిప్ ఏర్పాటు చేస్తామన్నారు. మీకు ఇచ్చే ఇళ్ళ విలువ సుమారు రూ.పది లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టాలను ఇస్తుంటే టీడీపీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని తెలిపారు. మొదట పట్టాలు ఇవ్వలేరని ఆరోపణలు చేశారని. ఇవి దొంగ పట్టాలు అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే జనార్దన్ ఆరోపించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇవి దొంగ పట్టాలు అని నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంటానని బాలినేని పేర్కొన్నారు. ఇవి ఒరిజినల్ పట్టాలు అయితే నువ్వు రాజకీయాల్లో నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. మీ ఐదు సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక పట్టా అన్నా ఇచ్చావా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఇస్తున్న ఇళ్ళ పట్టాలు కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయని గతంలో ఇచ్చిన టిడ్కో ఇళ్లు అల్లూరు, కొత్తపట్నం మండలాల్లో ఉన్నాయని తెలుసుకోవాలని బాలినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ సామ్రాజ్యం, వైసీపీ సీనియర్ నాయకులు రాయపాటి అంకయ్య, 2 డివిజన్ అధ్యక్షులు రాయపాటి సీమోను, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీసీలకు వైసీపీ పెద్ద పీట

విశాలాంధ్ర-పామూరు: బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెద్దపీట వేశారని, ఆర్థికంగా భరోసా ఇచ్చారని కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు రామిరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన దద్దాల నారాయణ, చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హత ప్రామాణికంగా జగన్మోహన్ రెడ్డి అందజేశారన్నారు. 2024 ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యకర్తలకు, నాయకులకు జోష్ పెంచి ఎన్నికలకు సిద్ధం చేయుటకు ఈనెల 10 మేదరమిట్లలో లక్షలాది మందితో సిద్ధం సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధం సభలకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉపసర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), గట్ల విజయభాస్కర్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ చల్లా సుబ్బారావు, అంబటి కొండారెడ్డి, యాట రాఘవేంద్ర, కొల్లూరు రవి కిరణ్ శర్మ,ముదియం అనంతరెడ్డి, కొత్తూరు రవి, షేక్ సలీం, షేక్ జిలాని, షేక్ హాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య నాయకుల సమావేశమునకు వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ భాషతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు దుమ్మా కొట్టారు.

ఎన్నికలకు పటిష్ట భద్రత: డీఎస్పీ

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సీఐలు,ఎస్సైలు ముందస్తు చర్యలు చేపట్టాలని డీఎస్పీ టి.మురళీకృష్ణ ఆదేశించారు. పట్టణంలోని ప్రతిపాటి సీతారామయోగిని కళ్యాణ మండపంలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు,ఎస్సైలతో ఎన్నికల సన్నద్ధతపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాలు, గ్రామాల్లో నిఘా పటిష్టం చేయాలన్నారు. వాహనాల తనిఖీలు పెంచి మద్యం, నగదు అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. పోలీసు అధికారులు,సిబ్బంది నిష్పక్షపాతంగా పని చేయాలని చెప్పారు. సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సారా,మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. రౌడీషీటర్లు,అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా పెంచాలని పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిస్పక్షపాతంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించు కునేలా శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. బ్యాలెట్ పేపర్లు, ఇవిఎం, వివిపిఏటి ఇతర పోలింగ్ మెటీరియ ల్‌కు పటిష్ట భద్రత ఏర్పాటుచేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పిస్తూ భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికలలో నేరాలకు పాల్పడిన వారిపై, చెడునడత కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. నగదు, మద్యం, అక్రమ రవాణాను అరికట్టుటకు విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

దాహార్తి తీర్చడం అభినందనీయం

విశాలాంధ్ర-పామూరు: చలివేంద్రాలు ఏర్పాటు చేసి బాటసారు ల దాహార్తి తీర్చడం అభినందనీయమని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు బొల్లా నరసింహారావు చౌదరి లు అన్నారు. మంగళవారం యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు సహకారముతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పువ్వాడ వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు చౌదరి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పలు చోట్ల సొంత నిధులతో నిధులతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నా యారవ శ్రీనును అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనోహర్, మండల ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి హయ్యద్ అమీర్ బాబు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దరిశి రాము, తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దోలా శేషాద్రి, ఇర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు,షేక్ రాజా రహంతుల్లా, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.